1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 10 డిసెంబర్ 2023 | www.navatelangana.com

చేయూతనిచ్చిన చెలిమి ఫౌండేషన్

నవతెలంగాణ - రాయపోల్



'నిరుపేద కుటుంబాలను ఆదుకోవడం కోసం చెలిమి ఫౌండేషన్ ఏర్పాటు చేశాం, ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందిన రాజు కుటుంబానికి చెలిమి ఫౌండేషన్ చేయూతనిచ్చింది' అని చెలిమి ఫౌండేషన్ అధ్యక్షులు గుర్రం తులసీదాస్ అన్నారు. రాయపోల్ మండల కేంద్రంలో ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందిన తిప్పరమైన రాజు కుటుంబానికి శనివారం నిత్యావసర సరుకులు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో చెలిమ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కొండాపురం యాదగిరి, కోశాధికారి దొంతుల ఆనంద్, సభ్యులు గుంటూకు శ్రీనివాస్ ,టెంట్ నర్సింలు, పెదూరి శ్రీనివాస్, యాట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం రాజ్యాంగ హక్కు

నవ తెలంగాణ - సిద్దిపేట



ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ పౌరులకు అందించే అభివృద్ధి- సంక్షేమ చర్యలు భారత రాజ్యాంగ హక్కు మాత్రమే అని, ఇది మనకు ఎవరో ఇచ్చే దయా, జాలి, బిక్షం కాదని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కర్రోల్ల రవిబాబు మహారాజ్ అన్నారు. శనివారం జరిగిన జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టుమని 10 శాతం మంది లేని అగ్రకులాలు ప్రభుత్వాన్ని ఆక్రమించడం అప్రజాస్వామికంగా భావిస్తున్నామన్నారు. ఈ పరిపాలనలో 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజల హక్కులకు ఎక్కడ భంగం కలిగినా ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తలు ఎంతటి పోరాటానికైనా సిద్ధపడతారని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బి.సదన్, డి.బి.రాజు,యాదగిరి, లక్ష్మణ్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పదవికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాజీనామా

నవతెలంగాణ-చేర్యాల



వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి జనగామ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో శనివారం హైదరాబాద్‌లోని శాసన మండలి కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీకి సంబంధించిన రాజీనామా లేఖను మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి అందజేశారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ గా రెండు సార్లు గెలిపించిన పట్టభద్రులకు పల్లా రాజేశ్వర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పట్ట భద్రుల అనేక సమస్యల పరిష్కారం కోసం, విద్యా ర్థులు, నిరుద్యోగుల సమస్యలతో పాటు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి అహర్నిశలు కృషి చేశానని తెలిపారు. ఇదే స్ఫూర్తి తో భవిష్యత్తులో నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పోరాడతానని తెలిపారు.

ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ
తెలంగాణ



జగదేవపూర్ మండల కేంద్రంలో గల స్థానిక ఎల్లమ్మ ఆలయంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేసీఆర్ ఆరోగ్యం తొందరగా కోలుకోవాలని కోరుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రచర్ల నరేష్ మండల నాయకులు పాల్గొన్నారు.

గుండెపోటుతో పారిశుధ్య కార్మికుడి మృతి

నవ తెలంగాణ- రాయపోల్



గుండెపోటుతో పారిశుద్ధ్య కార్మికుడు మృతి చెందిన సంఘటన రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. బేగంపేట పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో మంకిడి ఎల్లం(39) ఐదు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్‌గా పని చేస్తున్నాడు. ఆరు నెలల నుండి పారిశుధ్య కార్మికులకు వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ ఇబ్బందుతోందని తరచూ బాధపడుతుండేవాడు. ఎల్లం ప్రతి రోజులాగే శుక్రవారం ఉదయం ఇంటి నుంచి విధులకు వెళ్లాడు. మధ్యాహ్నం ఇంటికి వచ్చి భోజనం చేసి మళ్లీ గ్రామంలో విధులు నిర్వహించడానికి వెళ్లాడు. సాయంత్రం విధులు ముగించుకొని ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య ఫోన్ చేసింది. ఫోన్ లిఫ్ట్ చేయలేదు. హైస్కూల్ వద్ద వాటర్ ట్యాంక్ నీటిని సరఫరా కోసం వెళ్లాడు. అక్కడే గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయాడు. సుమారు రాత్రి 9.30 గంటల సమయంలో కుటుంబ సభ్యులు వాటర్ ట్యాంక్ వద్దకు వెళ్లి చూసేసరికి ఎల్లం మృతి చెంది ఉన్నాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య రజిని ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు బేగంపేట ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు.

వివాహిత అనుమానాస్పద మృతి

- అదనపు కట్నమే ప్రాణం తీసిందంటున్న పద్మ కుటుంబీకులు






నవ తెలంగాణ మిరు దొడ్డి

వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన మిరుదొడ్డి మండలంలో చోటుచేసుకుంది. వర్గల్ మండలం గుంటుపల్లి గ్రామానికి చెందిన మల్లయ్య లక్ష్మీల కూతురు పద్మ(26)ను రెండు సంవత్సరాల క్రితం మండల కేంద్రానికి చెందిన మొగుళ్ల కరుణాకర్‌కు ఇచ్చి వివాహం చేశారు. కొద్ది రోజులు సాఫీగా సాగిన వీరి సం సారంలో అదనపు కట్నం వేధింపులు మొదలయ్యాయి. అదనపు కట్నం కోసం కమలాకర్ భార్య పద్మను వేధించడం ప్రారంభించాడు. కుటుంబీకులు, పెద్దల సమక్షంలో కమలాకర్‌కు సర్ది చెప్పారు. శనివారం ఉదయం పద్మతో భర్త కమలాకర్ గొడవ పడి వెళ్లిపోయాడు. కొద్దిసేపటికే బెడ్ రూమ్‌లో పద్మ మృతి చెంది ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నా రు. హత్య చేసి పారిపోయిన కమలాకర్‌ను తీసుకురావాలని పోలీసుల తో బంధువులు వాధించారు. కొద్దిసేపు అక్కడ ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరించారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు

నవ తెలంగాణ- గజ్వేల్



తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డికి టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు వి.సత్యనారాయణ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని పరిపాలన కొనసాగాలని, ప్రజల సంక్షేమానికి నిరంతర కృషి చేయాలని విద్యారంగ సమస్యలు పరిష్కారం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. దుబారా ఖర్చులు తగ్గించి పొదుపు పాటిస్తూ, అనవసర కట్టడాల జోలికి వెళ్లకూడదన్నారు. నూతన ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్తీక చివరి శనివారం ప్రత్యేక అభిషేకం

నవ తెలంగాణ -గజ్వేల్



కార్తీక శనివారం సందర్భంగా శ్రీరామ కోటి భక్త సమాజం ఆధ్వర్యంలో 11 కోట్ల లిఖిత శ్రీరామ నామాలతో అద్దాల మందిరంలో కొలువైన సీతారాములకు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజనలతో, కీర్తనలతో భగవంతున్ని వేడుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగుతాయి. అలాంటి నామాన్ని 11కోట్ల లిఖిత రామ నామాలు నెల రోజుల పాటు కార్తీక మాసంలో వివిధ గ్రామాలకు చెందిన వేలాది భక్తులు భక్తితో లిఖించి అందించారన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. నేటి యువతి, యువతులే కాకుండా వృద్ధులు సైతం లక్షల సంఖ్యలో లిఖించి తరిస్తున్నారన్నారు. రామ నామమే శాశ్వతమన్నారు.







ఉచిత ప్రయాణం సంతోషకరం

- అట్టహాసంగా ప్రారంభమైన ఉచిత బస్సు ప్రయాణం
- కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మహిళలు









నవతెలంగాణ-బెజ్జంకి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం హామీ శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ వద్ద మధ్యాహ్నం అట్టహాసంగా ప్రారంభమైంది. కాంగ్రెస్ మండల నాయకులు లింగాల శ్రీనివాస్, మానాల రవి, డీవీరావు, శానకొండ శరత్ ఆర్టీసీ బస్సులో ప్రయాణించడానికి వచ్చిన మహిళలకు స్వీట్స్ పంపిణీ చేస్తూ ఆహ్వానించారు. బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

నవ తెలంగాణ- గజ్వేల్ : పది సంవత్సరాల తర్వాత తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఇంటికి పంపించి ప్రజాసంక్షేమం కోసం ఇందిరమ్మ రాజ్యాన్ని కోరుకున్నారని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి అన్నారు. శనివారం ఆయన ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్య స్థాపనకు నిరంతరంగా కృషి చేస్తామన్నారు. 6 గ్యారంటీలతో తెలంగాణలో కాంగ్రెస్‌కు అధికారం వచ్చిందని, రెండు రోజుల్లోనే రాజు ఆరోగ్యశ్రీ కి 10 లక్షల పెంపు, మహిళా సోదరులకు తెలంగాణలో ఎక్కడికి వెళ్లినా ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించిందన్నారు. మహిళలే మహాలక్ష్మి పథకాన్ని సోనియా గాంధీ గుర్తించిందని అందుకే ఆమె జన్మదిన వేడుక సందర్భంగా మహాలక్ష్మి పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేసినట్లు తెలిపారు. గజ్వేల్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గజ్వేల్ నియోజక వర్గ ప్రజలకు అందేలా చూస్తామన్నారు. నియోజకవర్గానికి అభివృద్ధి ఫలాలను తీసుకురావడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ పవనాలు వీస్తున్నాయన్నారు. ఆరు గ్యారంటీలు దశలవారీగా అమలు చేస్తామని చెప్పారు. ఏ ఒక్క హామీలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకడుగు వేయదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గంలో నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రకారం నిధులు మంజూరు చేసి ఇళ్ల నిర్మాణానికి కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్లు పేదలకు ఇచ్చిన ఇండ్ల విషయంలో తాను చర్చిస్తున్నట్లు చెప్పారు. రాజు ఆరోగ్యశ్రీ పేదలకు ఎంతోవరంగా మారుతుందని గతంలో రాజశేఖర్ రెడ్డి మాదిరిగానే రేవంత్ రెడ్డి పాలన సాగుతుందని తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గం లో అభివృద్ధి పనులను చేపట్టేందుకు ఆయా అధికారులతో చర్చించినట్లు ఆయన పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గజ్వేల్ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నానని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. నాయిని యాదగిరి, సర్దార్ ఖాన్, మల్లారెడ్డి, నక్క రాములు, నాగరాజు గౌడ్, నాయిని తిరుపతి, నర్సింలు, సురేష్, మొనగారి రాజు, పర్చూరు రాజు, బలరాం, శ్రీనివాస్ గౌడ్, వహీద్ ఖాన్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- నిజాంపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించినందుకు మండలంలోని మహిళలందరూ ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. పేద నిరుపేద కుటుంబాల మహిళలకు ఈ పథకం ఎంతో దోహదపడుతుందన్నారు. విద్యార్థుల నుంచి పండు ముసలోళ్ల వరకు ఉచిత బస్సు ప్రయాణం ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలో అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

నవ తెలంగాణ - సిద్దిపేట: టీఎస్ ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం మహిళలకు ఒక వరమని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. సిద్దిపేట గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి ఆవరణలో ఆర్టీసీ బస్సు ముందు జెండా ఊపి మహాలక్ష్మి పథకాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో సిద్దిపేట ఓల్డ్ బస్టాండ్ వరకు ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతిరోజు దాదాపు 30 నుంచి 40 వేల మంది మహిళలు ప్రయాణిస్తున్నారని, వారందరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉచితంగా ప్రయాణించేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచితంగా ప్రయాణించడం ద్వారా డబ్బులను ఆదా చేసుకోవచ్చున్నారు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడి నుంచి ఎక్కడికైనా, సిటీ బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్ : హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ రవాణా శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం అనంతరం హుస్నాబాద్‌లో శనివారం ఆర్టీసీ బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ఆర్టీసీ డీఎం, హుస్నాబాద్ కాంగ్రెస్ నేతలు ప్రారంభించారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ ప్రాంత మహిళా సోదరీమణులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ నెరవేర్చుకోవడం చాలా సంతోషకరమని మహిళ నాయకురాలు, నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. పిసిసి సభ్యులు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మండల అధ్యక్షుడు బంక చందు, వెన్న రాజు, బొంగోని శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్: రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, గజ్వేల్ ఏసీపీ మడత రమేష్ అన్నారు. శనివారం గజ్వేల్ బస్టాండ్‌లో మహాలక్ష్మి పథకం అమలులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశానుసరం ప్రారంభించినట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి హామీల అమలులో తొలి అడుగు పడిందన్నారు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, పట్టణంలోని సిటీ ఆర్డినర్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులలో ప్రయాణించే వెసులుబాటు ఉంటుందన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ సురేఖ, కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి నాయిని తిరుపతి సర్దార్ ఖాన్ ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

ఉచితం బాగుంది



నవ తెలంగాణ - సిద్దిపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం బాగుంది. ఉచిత ప్రయాణంతో ఎన్నిసార్లు అయినా వెళ్లి కూతుళ్లను, మనవండ్లను, మనమరాళ్లను చూడొచ్చు.

- వజ్రవ్వ, కందికట్కూర్

ఆనందకరం



రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన రెండు రోజుల్లోనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ హామీని అమలు చేయడం చాలా ఆనందకరం. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు. ఈ పథకం చాలా బాగుంది.

- నాగుల స్వరూప

బడుగులకు వరం



ఈ రోజుల్లో ప్రయాణం సాగించడం వ్యయప్రయాసాలతో కూడుకున్నది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కాంగ్రెస్ అమలు చేయడం హర్షణీయం. బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉచిత ప్రయాణం వరంగా ఉపయోగపడుతుంది.

- మానాల తిరుమల, కాంగ్రెస్

అభినందనీయం



బడుగు బలహీన వర్గాల ప్రజలు, వృద్ధులు అధికంగా ప్రయాణం సాగిస్తుంటారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేయడం అభినందనీయం. కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

- అంజలి, మహిళా కండక్టర్

నిరుపేదలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ అమలు

జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవ తెలంగాణ - సిద్దిపేట



నిరుపేదలు ఒక్క రూపాయి ఖర్చు చేయకుండా రాజీవ్ ఆరోగ్యశ్రీలో వైద్య సదుపాయం రూ.10 లక్షల వరకు పొందొచ్చని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం రూ.10 లక్షల పథకాన్ని సిద్దిపేట గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రిలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ శనివారం ప్రారంభించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం రూ.10 లక్షల పోస్టర్‌ను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాశీనాథ్, జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్, ఆసుపత్రి ఆర్ఎం డాక్టర్ సదానందంతో కలిసి కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకం 2008లో ప్రారంభమైందన్నారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు రూ.5 లక్షల వైద్య సాయం పేదలకు ఉండేదన్నారు. ఈరోజు నుండి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం వైద్యసాయం రూ.10 లక్షలకు ప్రభుత్వం పెంచిందని తెలిపారు. జిల్లాలో 9 ప్రైవేట్ ఆస్పత్రులు, 5 ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ పథకం అమలవుతుందని అన్నారు. ఈ పథకం జిల్లాలో అమలును ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో కలెక్టరేట్ నుండి ప్రత్యేకంగా సమీక్షిస్తామని తెలిపారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పథకం అమల్లో ఏమన్నా సమస్యలు ఉంటే ఫిర్యాదు చేసేందుకు రేపటి నుంచి కలెక్టరేట్‌లో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు

నవ తెలంగాణ సిద్దిపేటఅర్బన్



ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఒక్కటే మార్గమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. శనివారం ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాముని గోపాలస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనం ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. అందుకు సీపీఎం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. ఆరు గ్యారంటీలు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు, 24 గంటల కరెంట్, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన తదితర అంశాలు ఉన్నాయని, కాంగ్రెస్ గతంలో పాలించిన సందర్భంగా అనేక రకాలుగా ప్రజా వ్యతిరేక పాలన సాగించిందని గుర్తు చేశారు. సరళీకరణ ఆర్థిక విధానాలు అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సీపీఎంకు ఎలాంటి భ్రమలు లేవన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు పోరాటాలే సరైన మార్గమనిన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లా రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ళ బండి శశిధర్, శెట్టి పెల్లి సత్తి రెడ్డి, జి. భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగర వెంకట్ మావో, ఆలేటి యాదగిరి, చొప్పరి రవి కుమార్, అమ్ముల బాల్ నరసయ్య, బండకింద అరుణ్ కుమార్,తిప్పారపు శ్రీనివాస్, దాసరి ప్రశాంత్, అత్తిని శారదా, సింగిరెడ్డి నవీన తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. పిసిసి సభ్యులు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, చిత్తారి పద్మ రవీందర్, మండల అధ్యక్షుడు బంక చందు, మహిళా నాయకురాలు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చిన్నకోడూరు : తెలంగాణ చరిత్రలో సోనియాగాంధీ పేరు సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు అజ్జుయాదవ్ అన్నారు.

సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాజు యాదవ్, వెంకటస్వామి, రాజమల్లు, బాలయ్య, శంకరయ్య, రాజిరెడ్డి, బుచ్చయ్య, దస్తగిరి, మల్లేశం, కనకరెడ్డి పాల్గొన్నారు.

నవ తెలంగాణ దుబ్బాక: కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా శనివారం దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఇందిరమ్మ పాలనను కొనసాగిస్తుందన్నారు. కాంగ్రెస్ నాయకులు అన్వర్, మక్బూల్, శ్రావణ్,వినయ్ ఉన్నారు.

నవతెలంగాణ-మద్దూరు : పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ఉంటుందని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్ అన్నారు, ఈ సందర్భంగా జాలపల్లి గ్రామంలో శనివారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు బూర గంగాధర్, రామ్ రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్లు, నారిత, రామకృష్ణారెడ్డి, సాగర్, రాములు సార్, ఆంజనేయులు, కనకాంబరం, బాలయ్య, నీల యాదగిరి, సంపతి, భాను, అశోక్, సీనియర్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





నవతెలంగాణ ములుగు: సోనియాగాంధీ వేడుకలను ములుగు మండలం మామిడాల గ్రామంలో సర్పంచ్ నాగరాణి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి పచ్చిమడ్ల కృష్ణ ముక్కెర శంభు లింగం జీడిగంటి స్వామి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





'ఉచిత ప్రయాణం' పట్ల మహిళల సంతోషం



నవతెలంగాణ-పుల్కల్

మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాన్ని కల్పించడం పట్ల స్థానిక మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. పుల్కల్ మండల కేంద్రంలో పల్లె వెలుగు బస్సుల ఎదుట మహిళలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహి ళలకు ఉచిత ప్రయాణంతోపాటు.. నిరుపే దలకు మెరుగైన వైద్యం కోసం రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని శనివారం నుంచే అమలు చేయడంతో కొత్త ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పి.. అభినం దనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్కల్ సర్పంచ్ శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ సాజిద్, మహమ్మద్ రజాక్, మహమ్మద్ ఫయాజ్, ప్రశాంత్, భాస్కర్, మన్నె విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ ఎమ్మెల్యేగా మాణిక్‌రావు ప్రమాణ స్వీకారం..



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ శాసనసభ్యుడిగా రెండోసారి గెలుపొందిన మాణిక్‌రావు అసెంబ్లీలో శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రోటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ మాణిక్‌రావును ఎమ్మెల్యేగా ప్రమాణం చేయించారు. అనంతరం శాసనసభ ఆవరణలో జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాగా ముందుగా తెలంగాణ భవన్‌లో ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించిన అనంతరం శాసనసభకు వెళ్లినట్టు ఎమ్మెల్యే తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చేందుకు శాయశక్తులా కృషి చేస్తానన్నారు.



హ్యాట్రిక్ విజయం మరింత బాధ్యతను పెంచింది

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్‌చెరు నియోజకవర్గం ప్రజలకు సేవకుడిలా పని చేస్తా
- మూడోసారి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-పటాన్‌చెరు

మినీ ఇండియాగా పేరొందిన పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి మూడోసారి శాసన సభ్యుడిగా హ్యాట్రిక్ విజయం సాధించడం మరింత బాధ్యతను పెంచిందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మూడోసారి పటాన్‌చెరు ఎమ్మెల్యేగా శనివారం రాష్ట్ర అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం బీఆర్‌ఎస్ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆశీస్సులతో కేటీఆర్, హరీశ్‌రావు ప్రోత్సాహంతో పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజల అండ దండలతో మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం జరిగిందన్నారు. ప్రజల ఆకాంక్షలు ఆలోచనలకు అనుగుణంగా గత దశాబ్ది కాలంలో రూ.9000 కోట్లతో నియోజ కవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లినట్టు చెప్పారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు అందించి ప్రజల ఆర్థికాభ్యున్నతికి తోడుగా నిలుస్తామన్నారు. గత 35ఏండ్లుగా కష్టసుఖాల్లో, గెలుపోటముల్లో వెన్నంటి నిలుస్తున్న ప్రతీ ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



వికలాంగులకూ 'ఉచిత ప్రయాణం' కల్పించాలి

- ఎన్నికల హామీలు అమలు చేయాలి
- ఎన్పీఆర్డీ జిల్లా గౌరవ అధ్యక్షులుమల్లేశం, ప్రధాన కార్యదర్శి పోచయ్య

నవతెలంగాణ-జోగిపేట

మహిళలకు మహాలక్ష్మి పథకంలాగే వికాలాంగులకూ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఎన్పీఆర్డీ సంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు టి.మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నె పోచయ్యలు డిమాండ్ చేశారు. స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. వికలాంగుకు కూడా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని మేనేఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటించిందని.. కాబట్టి వెంటనే అమలు చేయాలన్నారు. సోనియా గాంధీ జయంతి సందర్భంగా శనివారం రోజున మహాలక్ష్మి పథకాన్ని జెండా ఊపి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారని.. దీన్ని ఎన్పీఆర్డీ స్వాగతిస్తుందన్నారు. అభయహస్తం మేనిఫెస్టోలోని 29వ అంశంగా పేర్కొన్న వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కూడా వెంటనే అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో వట్టిపల్లి మండల్ అధ్యక్షులు సుభాష్ నాయక్, పుల్కల్ మండల్ నాగయ్య జోగిపేట మండల్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



గీతం విద్యార్థులకు బిల్డ్ గ్రాంటు

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఏడుగురు విద్యార్థులకు పరపతి అభివృద్ధి కోసం ఉత్తమ వినియోగ పెట్టుబడి (బిల్డ్) గ్రాంటు లభించింది. ప్రతీ విద్యార్థీ ఈ పథకం కింద లక్షల రూపాయల నగదును అందుకుని తమ సృజనాత్మకతను చాటుకున్నారు. ఐఐటీ హై దరాబాద్ లోని ఐటీఐసీ ఇంక్యుబేటర్, గ్రీన్ కో గ్రూపు గీతం ఆవిష్కర్తల అసాధారణమైన పనిని గుర్తించి, సత్కరించాయి. మురుగునీటి నిర్వహణలో స్థిరమైన పరిష్కారాలు చూపిన గీతం పూర్వ విద్యార్థి అనిక్ పంజాబీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వెన్నెముక ఆరోగ్యాన్ని పునర్నిర్వచించిన పూర్వ విద్యార్థి అనోష్ కె.విబీ స్టెమ్ క్వెస్ట్ ను రూపొందించిన సీఎస్ఈ రెండో ఏడాది విద్యార్థి లోచన్ మతుకుమిల్లిబీ మన దాహాన్ని తీర్చుకోవడానికి ఆరోగ్యకరమైన విధానాన్ని పరిచయం చేసిన బీ.ఫార్మా విద్యార్థిని నమ్రత యంత్రాప్రగడబీ దృష్టి లోపం ఉన్న వారికి వినూత్న పరిష్కారం చూపిన బీ.కాం (హానర్స్) విద్యార్థిని సుష్మాదేవి ప్రత్తిపాటిబీ సృజనాత్మక చాతుర్యంతో షాపింగ్ అనుభవాన్ని విప్లవాత్మకంగా మార్చిన సీఎస్ఈ చివరి ఏడాది విద్యార్థి సజ్జాద్ హుస్సేన్‌బీ ఆస్తమా కేర్, మేనేజ్మెంట్లో తాజా జీవితాన్ని పొందేలా చేసిన సీఎస్ఈ మూడే ఏడాది విద్యార్థి మేడమల్లి సుచంద్రహాస్ ఈ లక్ష రూపాయల గ్రాంటును అందు కున్నారు. ఈ పురస్కారం గీతం అందించిన ప్రోత్సాహక వాతావరణాన్ని మాత్రమే కాకుండా ఆవిష్కర్తల అసాధారణ ప్రతిభను కూడా వెల్లడి స్తోంది. గీతం అందించిన వనరులు, మార్గదర్శనం, ప్రోత్సాహకాలు ఈ విజయంలో కీలక పాత్ర పోషించాయి. ఈ విజయాన్ని కొనసాగిం చాలని వెంచర్ డెవలప్మెంట్ కేంద్రంలోని శిక్షకులు కోరుకుంటున్నారు. సృ జనాత్మకత, ఆవిష్కరణ సంస్కృతిని పెంపొందించుకోవడాన్ని గీతం ప్రోత్సహిస్తోంది.



మహాలక్ష్మి పథకం ప్రారంభం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించే 'మహాలక్ష్మి' పథకాన్ని నారాయణఖేడ్‌లో డీఎస్పీ వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే సతీమణి అనుపమ రెడ్డిలు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఈ పథకాన్ని ప్రారంభించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ స్వరూప్ షెట్కార్, రమేష్ చౌహాన్ సిఐ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు థాయిర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

















నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ఖేడ్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి స్వగృహంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. నాడు స్వరాష్ట్ర ఉద్యమ సమయంలో 1200 మంది అమరుల త్యాగాలను గుర్తించి.. వారికీ న్యాయం చేయాలని ఆలోచించి సోనియమ్మ తెలంగాణ ఇచ్చిందన్నారు. అయితే స్వరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మొదటిసారిగా అధికారాన్ని చేపట్టిన సందర్భంగా.. ఈ యేడు ఘనంగా సోనియమ్మ జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఇక్కడ చేపట్టిన వేడుకల్లో సీనియర్ నాయకులు బోజిరెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేయించినట్టు చెప్పారు.

జహీరాబాద్ : సోనియాగాంధీ వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ ఉజ్వల్ రెడ్డి అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ నివారం సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా జండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక కమ్యూనిటీ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధికారం కోల్పోతామని తెలిసినప్పటికీ.. తెలంగాణ లోని యువకుల ఆత్మబలిదానాలను ఆపాలని రాష్ట్రాన్ని ప్రకటించిన వీర వనిత సోనియా గాంధీ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు కావడంతో గ్రామీణ స్థాయి నుండి కార్యకర్తలు అందరూ ఎంతో ఉత్సాహంలో ఉన్నారన్నారు. ఇదే ఉత్సాహంతో పంచాయతీ. జెడ్పి, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా విజయ జెండాను ఎగంవేస్తామన్నారు. ఈ సమావేశంలో రాములు యాదవ్, నర్సింలు, ఖాజామీయా నరసింహారెడ్డి, రాములు, శ్రీకాంత్, రాజు, అనంత నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఐడీఏబొల్లారం : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శివసాయి జెట్లింగ్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు పరిశ్రమలో స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివసాయి మాట్లాడుతూ.. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జిన్నారం : కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వడ్డే కృష్ణ ఆధ్వర్యంలో ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ రెడ్డి సమక్షంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కల నెరవేర్చి తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన తల్లి సోనియా గాంధీ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల అఖండ మద్దతుతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం సంతోషకరమని.. సీఎం రేవంత్ రెడ్డి అండ్ టీంకు కృతజ్ఞతలు తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్‌గౌడ్ నాయకత్వంలో మరింత అభివృద్ధి పథంలోకి దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జనాభాయి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజు గౌడ్ , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్, పల్నాటి భాస్కర్ విష్ణుమూరి, మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

సదాశివపేట : సదాశివపేట పట్టణంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి సంబురాలు జరిపారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఎంతో అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్ గుండు రవి, ప్రసన్నలక్ష్మి శంకర్ గౌడ్, నాయకులు పట్నం సుభాష్, విష్ణువర్ధన్ రెడ్డి, రాయపాడు రమేష్, మైనారిటీ నాయకులు షాజీ భాయ్, సాబీర్, చోటు భాయ్, ఖలీల్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పుట్ట నరసింగా రావు, నాయకులు నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ గౌడ్, మద్ది ప్రతాప్‌రెడ్డి, మండల వివిధ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వట్‌పల్లి : మండల కేంద్రం చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ వట్పల్లి గ్రామాధ్యక్షులు దిగంబరావు, పార్టీ యూత్ మండల ాధ్యక్షులుశ్రీకాంత్ రెడ్డి, మేడికుంద గ్రామ మాజీ ఎంపీటీసీ శంకరప్ప, సురేష్, పెద్దన్న, నహీం, గోపాల్ రెడ్డి, సత్యనారాయణ, వెంకట్రావు, వసంతరావు, ధనుంజయ పాల్గొన్నారు.

మునిపల్లి : మండలంలోని ఆయా గ్రామాల్లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా జరిపారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. కంకోల్‌లో సోనియా చిత్రపటనికి పూలమాలవేసి కేక్ కట్ చేశారు. అనంతరం కార్యకర్తలు మాట్లాడుతూ.. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ అని అన్నారు. పదేండ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సోనియమ్మ పుట్టినరోజు పరిష్కరించుకొని.. ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకం ప్రారంభించడం శుభపరిణామమన్నారు. ఈ సందర్భంగా సోనియా గాంధీకి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ఆందోల్ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ధన్యవాదాలు తెలిపారు.

దేశం గర్వించదగ్గ నేత సోనియాగాంధీ



నవతెలంగాణ-జోగిపేట

భారతదేశం గర్వించదగ్గ మహోన్నత నేత సోనియా గాంధీ అని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీ మునిగిపోయినా.. తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను గుర్తించి ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు అన్నారు. సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక చౌరస్తాలో సోనియాగాంధీ ప్రతిమకు పాలాభిషేకం చేశారు. బాణాసంచాలు కాల్చితూ ప్రతి ఒక్కరికి స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల కల సహకారం అయిందంటే అది సోనియాగాంధీ వల్లే అన్నారు. తెలంగాణ ప్రజలు కోరుకుంటున్న నిధులు, నీళ్లు, నియామకాల పైన అప్పటి ఉప ముఖ్యమంత్రి హోదాలో దామోదర రాజనర్సింహ సోనియా గాంధీకి తెలంగాణ ఆవశ్యకతపై ఇచ్చిన నివేదికకు స్పందించిన ఆమె తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. రాష్ట్ర సాధనలో దామోదర రాజ నర్సింహ ఎంతో కీలకంగా వ్యవహరించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రమ ఐదు నుంచి పది లక్షలకు పెంపు రెండు పథకాలను ప్రారంభించింది అన్నారు. దామోదర రాజ నర్సింహ కు వైద్య ఆరోగ్యశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను కేటాయించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగరాజు, దుర్గేష్, చందర్, కో ఆప్షన్ సభ్యులు అల్లే శ్రీకాంత్, పార్టీ నాయకులు డి. శ్రీనివాస్, మధు, రాజు, కృష్ణ, రాజశేఖర్, ప్రభాకర్ రెడ్డి, రవి, ప్రేమ్‌కుమార్, శరత్ బాబు, శివ, సందీప్ గౌడ్, రాధాకృష్ణ, యాదయ్య, దశరథ్, అనిల్, అలీఅబ్బాస్, కాజా పాల్గొన్నారు.



విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ఎస్టీయూటీఎస్ సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు సయ్యద్ సాబెర్ అలీ ప్రభుత్వాన్ని కోరారు. స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ సంగారెడ్డి జిల్లా శాఖ శనివారం ఎస్టీయు భవన్ సంగారెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి.. తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా ప్రజా పాలనను అందిం చబోతున్న రేవంత్ రెడ్డికి జిల్లా అధ్యక్షులు సయ్యద్ సాబెర్ అలీ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్ శుభాకాంక్షలు తెలి పారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి సత్వర చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజా ప్రభుత్వానికి ఎస్టియు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఉద్యోగ ఉపా ధ్యా యుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సివిల్ సర్వీ సెస్ జాయింట్ స్టాఫ్ ఆఫ్ కౌన్సిల్‌ను పునరుద్ధరణ చేసి రాష్ట్ర స్థాయిలో జిల్లా స్థాయిలో ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి విద్యారంగ బలోపేతానికి సత్వరమే విధివిధానాలు రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపా ధ్యాయులకు ఒకటో తారీఖున వేతనాలు, పాత పెన్షన్ పునరుద్ధరించుట, ఉపాధ్యాయ నియమాలకు ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయుటకు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ రమేష్ కుమార్,కార్యదర్శులు హఫీస్, జీవన్ రాథోడ్, జిల్లా ఆర్థిక కార్యదర్శి రమణ కుమార్, ప్రతాప్ రెడ్డి, సుందర్ రావు, విజయ్‌కుమార్,శ్రీనివాస్, అంజద్ అలీ పాల్గొన్నారు.



కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు..

నవతెలంగాణ-సంగారెడ్డి

బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకోవాలని సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల దుర్గా భవాని మాత ఆలయంలో బీఆర్ఎస్ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్వరగా కోలుకోవాలని వేడుకున్నారు. మళ్ళీ ఆరోగ్యంగా తిరిగి వచ్చి.. తెలంగాణ ప్రజలకు మరింత సేవ చేయాలని, రాష్ట్రం అభివృద్ధి దిశగా నడిపించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు అఖిల్, రఘు, కార్తిక్, సత్యనారాయణ, రామ్ రెడ్డి, బబ్బి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి పథకాలు ప్రారంభం





నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, మహిళలకు ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తూ అందుబాటులోకి తెచ్చిన మహాలక్ష్మి పథకాలను జిల్లా స్థాయిలో కలెక్టర్ డాక్టర్ శరత్ శనివారం లాంఛనంగా ప్రారంభించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆవరణలో ముందుగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు పథకాన్ని ప్రారంభించిన అనంతరం మహాలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టారు. మహిళలకు ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తూ ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులను కలెక్టర్ పచ్చ జెండా ఊపి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, బాలికలు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసేందుకు మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసేందుకు వీరికి జీరో టికెట్ ఇస్తారన్నారు. అదేవిధంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచిందని, ప్రతీ నిరుపేద కుటుంబానికి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల విలువైన ఉచిత వైద్య సేవలు అందిస్తుందన్నారు. మహిళలు, బాలికలు, ఉద్యోగినులు, విద్యార్థినులతో బస్సులు ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆవరణ నుంచి ఆర్టీసీ బస్టాండ్, పోతిరెడ్డిపల్లి చౌరస్తా, కలెక్టరేట్ వరకు బస్సులో ప్రయాణం చేశారు. ఆర్టీసీ బస్సులో మహిళలతో కలిసి కలెక్టర్ శరత్, అదనపు కలెక్టర్ మాధురి,ఇతర జిల్లా మహిళా అధికారులు ప్రయాణించారు. బస్సులోని మహిళలకు ఎలాంటి చార్జీలు లేకుండా జీరో ఫేర్ తో కూడిన మహాలక్ష్మి టికెట్‌లను కలెక్టర్ స్వయంగా అందజేశారు. ఉచిత రవాణా వసతిని అందుబాటులోకి తేవడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ మాధురి,ఆర్టీసీ ఆర్ఎం ప్రభులత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గాయత్రి దేవి, జిజిహెచ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వాణి, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్, జిల్లా అధికారులు,మున్సిపల్ కమిషనర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చలి పంజా..

- ఒక్కసారిగా పెరిగిన చలి..
- ఉదయం 9 గంటల వరకూ కమ్మేస్తున్న పొగమంచు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు



నవతెలంగాణ-మునిపల్లి

రెండ్రోజుల నుంచి చలి వణికిస్తోంది. మిచౌంగ్ తుఫాన్ తర్వాత ఒక్కసారిగా చలి తీవ్రత పెరిగింది. ఉదయం 9 గంటల వరకు పొగమంచు ఆవరించి ఉండడంతో.. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి నుంచి బయటికి రావాలంటే జంకుతున్నారు.

మునిపల్లి మండలంలో పెరిగిన చలి తీవ్రత స్పష్టంగా కనిపిస్తోంది. ఉదయం వాకింగ్‌కు వెళ్లేవారు, వ్యవసాయ పనుల మీద పొలానికి వెళ్లే వారితోపాటు వివిధ పనుల మీద ఉదయాన్నే ఇంటినుంచి బయటికి వెళ్లే వారు.. కమ్మేసుకున్న పొగమంచు వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం తొమ్మిది గంటలైనా మంచు తగ్గకపోవడంతో.. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు నానా అవస్థలు పడుతున్నారు. మంచు కారణంగా కార్మికులు, ఉద్యోగస్తులు, రైతుల బాధలు వర్ణనాతీతం.

కాగా పెరిగిన చలి తీవ్రత వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ సంధ్యారాణి సూచించారు. చలి తీవ్రత వలన చర్మంలో తేమ తగ్గిపోయి శర్మం పొడిబారి పోతుందని, దగ్గు జలుబు గొంతు నొప్పి వచ్చే అవకాశాలు ఉన్నాయని.. అప్రమత్తంగా ఉండాలన్నారు. శరీరాన్ని పూర్తిగా కప్పే షెటర్లు, టోపీలు ధరించాలని వైద్యుల సూచన మేరకే మందులు వాడాలన్నారు.

సునీతా రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ ఎమ్మెల్యేగా సునీతారెడ్డి శనివారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా.. నర్సాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయ కులు పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌లోని ఆమె నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సన్మా నించారు. సునీత రెడ్డిని కలిసిన వారిలో నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మెన్ నహీముద్దీన్, కౌన్సిలర్లు అశోక్ గౌడ్, నాయకులు పంబల్ల బిక్షపతి, కుమ్మరి నాగేష్, ఆంజనేయులు గౌడ్, సత్యం గౌడ్ తదితరులు ఉన్నారు.

కేసీఆర్ కోలుకోవాలని ఆలయంలో పూజలు



నవతెలంగాణ-చేగుంట

మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు(కేసీఆర్) పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని.. త్వరలోనే ప్రజల మధ్యకు రావాలని చేగుంట పట్టణ కేంద్రంలోని వెంక టేశ్వర ఆలయంలో శనివారం చందాయిపేట సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసీఆర్ సేవలు ప్రజలకు చాలా అవసరమని, పదేండ్లు ముఖ్యమంత్రిగా కొనసాగి ప్రజలకు అనేక పథకాలు అందించారన్నారు. హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన తొందరగా కోలుకోవాలని కోరుకున్నట్టు చెప్పారు.



రోహిత్ అనే నేను..

ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన రోహిత్

నవతెలంగాణ-మెదక్

మెదక్ ఎమ్మెల్యేగా డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ప్రమాణస్వీకారం చేశారు. శనివారం తెలంగాణ మూడో అసెంబ్లీ మొదటి సమావేశంలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే రోహిత్ చేత రాష్ట్ర శాసనసభలో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ ప్రమాణం చేయించారు. మెదక్ శాసభ సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు సభ నియమాలకు కట్టుబడి ఉంటానని, వాటిని అనుసరిస్తూ సభ మర్యాదను, సంప్రదాయాలను పాటిస్తానని ఇంగ్లీష్ లో దైవ సాక్షిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ స్థానాలతో పోలిస్తే 26 ఏళ్ల వయస్సులో ఎమ్మెల్యేగా రోహిత్ తొలిసారి అసెంబ్లీలో అడుగు పెట్టడం విశేషం. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గంలోని పార్టీ నేతలు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

నేడు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం..

- ఆరు గ్యారెంటీల్లో రెండు అమలు పరిచాం
- బీఆర్ఎస్ ప్రభుత్వమున్నప్పుడు దౌర్భాగ్య స్థితిలో ఉన్నాం
- అంబులెన్స్‌లను మద్యం, డబ్బుల రవాణాకు ఉపయోగించారు
- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు
- మాటల్లో కాదు చేతల్లో అభివృద్ధి చేస్తా..

నవతెలంగాణ-మెదక్

నిన్నమొన్నటి దాకా ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో దౌర్భాగ్య పరిస్థితులను గడిపామని, ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వ ఆదేశాల మేరకు మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంలో రూ.10 లక్షలకు పెంపు పథకాలను శనివారం మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ రాజర్షిషాతో కలిసి ప్రారంభించారు. ముందుగా ఆరోగ్యశ్రీ పథకానికి సంబం ధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి.. అనంతరం మహాలక్ష్మి పథకంలో భాగంగా మెదక్ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వాసుపత్రి నుంచి ఆర్టీసీ బస్ డిపో వరకు మహిళలు, విద్యార్థులతో కలిసి ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడుతూ.. ఇది ప్రజల ప్రభుత్వం అని, ప్రజలకు సహాయపడే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. ఇదివరకు ఉన్న ప్రభుత్వంలో 108 అంబులెన్స్‌లు మద్యం, డబ్బుల రవాణాకు, ప్రత్యర్థి పార్టీల నాయకుల ప్రసంగాలను అడ్డుకునేందుకు మాత్రమే పని చేశాయన్నారు. ఇకపై ఆసుపత్రుల్లో ఉన్న 108 వాహనాలను ప్రజల అత్యవసర సేవలకు మాత్రమే ఉపయోగపడే విధంగా వినియోగించాలని వైద్యాధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీలలో భాగంగా ప్రారంభించిన రెండు పథకాలను



ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మెదక్ అభివృద్ధిని మాటల్లో కాదు చేతల్లో చేసి చూపిస్తా అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేసిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలతో పాటు బాలికలు, విద్యార్థినులు, థర్డ్ జెండర్ లు ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. ఉచిత ప్రయాణంతో బస్సుల్లో రద్దీ పెరిగే అవకాశ మున్నందున, బస్ స్టేషన్ల నిర్వహణ పై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఈ పథకం ద్వారా విద్యార్థులకు, మహిళా ఉద్యోగులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ఉచిత ప్రయాణం అమలులో సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సూచిం చారు. మంచి స్ఫూర్తితో మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలందరూ టీఎస్ ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలని కోరారు.

జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. ఆరోగ్య శ్రీ పథకంలో పది లక్షలకు పెంపు ద్వారా 1672 వ్యాధులకు చికిత్సను అన్ని స్పెషాలిటీ, మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ లో ఉచిత వైద్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో ఉన్న మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం జీరో చార్జీ టికెట్ అందించడం జరుగుతుందని, ఇది మహిళా సాధికారతకు దోహదపడడంతో పాటు ఆర్టీసి బస్సులో ప్రయాణం వల్ల మహిళలకు రక్షణ ఉంటుందన్నారు. పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్ సర్వీసుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయ వచ్చని వెల్లడించారు. హైదరాబాద్ లో నడిచే సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సు ల్లోనూ ఉచిత ప్రయాణం వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి చందూనాయక్, డిసిహెచ్ చంద్రశేఖర్, పిడి మెప్మా ఇందిర, ఆర్డిఓ అంబదాస్ రాజేశ్వర్, ఆర్టిసి డిఎం సుధ, మెదక్ తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ జానకి సాగర్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, నాయకులు జీవన్ రావు, సురేందర్ గౌడ్, బొజ్జ పవన్, ఆంజనేయులు గౌడ్, హఫీజ్, పరుశురాం గౌడ్, నాగరాజు, ప్రజాప్రతినిధులు, మహిళా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు..

మెదక్ ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో బాలికలు, మహిళలు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు ఆసక్తి కనబరిచారు. మెదక్ జిల్లా కేంద్రంలోని రెండు బస్ స్టాండ్‌లు మహిళలతో కిక్కిరిసిపోయాయి. గుర్తింపు కార్డులను చూపించి మహిళలు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉచిత బస్ సౌకర్యం తమకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని మహిళలు, మహిళా ఉద్యోగులు, వ్యాపారస్తులు, విద్యార్థినులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని తెలిపారు.



స్నేహితుడికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-కౌడిపల్లి

కౌడిపల్లి గ్రామానికి చెందిన శంకర్ గత కొన్ని రోజులుగా లివర్ కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న 1997-98 పదో తరగతి బ్యాచ్‌కి చెందిన అతని స్నేహితులు అండగా నిలిచారు. వాట్సాప్ గ్రూప్ ద్వారా నగదు జమ చేసి రూ.76వేలను శంకర్‌కు శనివారం అందజేశారు. ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెల్సుకున్నారు. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించి.. అవసరమైతే తమకు తోచిన సహాయాన్ని మరల అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలోకె.శ్రీనివాస్ గుప్తా, పి.ఆంజనేయులు, రాయగిరి, రవిగౌడ్, ఆంజనేయులు, లక్ష్మణ్ యాధులు, సుధాకర్, మనోహర్ గౌడ్, సత్యం, దూద్య నాయక్, రాజాగౌడ్, పాండు నాయక్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

సునీతా రెడ్డిపై అసత్యపు ఆరోపణలు సరికాదు

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మున్సిపల్ చైర్మెన్ మురళీధర్ యాదవ్, ఎమ్మెల్యే సునీత రెడ్డిపై అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ నహీముద్దీన్, పట్టణ అధ్యక్షుడు పంబల్ల బిక్షపతి, నాయకులు సత్యం గౌడ్‌లు అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రవేశపెట్టిన ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే సునీతారెడ్డిని ఆహ్వానించకపోవడం ప్రోటోకాల్ ఉల్లంఘించడమేనన్నారు. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ.. నర్సాపూర్‌లోని 76 సర్వే నెంబర్‌లో గల భూమిలో శు



క్రవారం నాడు రెవెన్యూ శాఖ మున్సిపల్ శాఖ అధికారులు అక్రమ కట్టడాలను కూల్చివేయడంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి ప్రమేయం ఉన్నట్టు ఆరోపించడం మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్‌కు తగదన్నారు. ఈ అక్రమ కట్టడాల కూల్చివేతలో ఎమ్మెల్యే సునీత రెడ్డికి ఎటువంటి సంబంధం లేదన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో తనకు ఓట్లు వేయలేదన్న నేపంతో కక్షపూరితంగా మున్సిపల్ చైర్మెన్ మురళీధర్ యాదవ్.. నిరుపేద కుటుంబాలకు చెందిన ఇళ్లను అక్రమ కట్టడాలుగా చిత్రీకరించి కూల్చివేయించారన్నారు. నర్సాపూర్‌లో పాత ప్రభుత్వ భవనాలు కూల్చివేసిన సమయంలో ఆ భవనాల స్క్రాప్‌ను చైర్మెన్ మురళీధర్ యాదవ్ అకారణంగా అమ్ముకున్నారని ఆరోపించారు ఈ కార్యక్రమంలో నాయకులు నాగేష్, దావూద్, ఆంజనేయులు గౌడ్ తదితరులు ఉన్నారు.



సునీతా లక్ష్మారెడ్డి ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన సునీత రెడ్డి.. అసెంబ్లీలో శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ.. ఎమ్మెల్యేతో ప్రమాణ స్వీకారం చేయించారు.



కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకుని ప్రజల్లోకి వచ్చి సేవలందించాలని మెదక్ జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ తెలిపారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రెండ్రోజుల క్రితం తన వ్యవసాయ క్షేత్రంలో కాలుజారి కిందపడి గాయాలపాలైన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం విధితమే. కాగా ఆయన త్వరగా కోలుకోవాలంటూ జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో మనోహరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్‌తో కలిసి బీఆర్ఎస్ నాయకులు మండలంలోని కాళ్ళాకల్ బంగారమ్మ దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ త్వరగా కోలుకుని ప్రజలకు సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, శివ్వగోని పెంటా గౌడ్, నాగిరెడ్డి, నాగయ్య, అఫ్సర్, మహెందర్‌గౌడ్, సాయిగౌడ్ పాల్గొన్నారు.



ఫ్రీ టికెట్ పై మహిళలతో జగ్గారెడ్డి మాటామంతీ..

నవతెలంగాణ-సంగారెడ్డి

మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాన్ని 'మహాలక్ష్మి' అనే పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం శనివారం నుంచి ప్రారంభించిన విషయం విధితమే. అయితే పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి.. ఇస్నాపూర్ నుంచి రుద్రారం వరకు ఆర్టీసి బస్‌లో ప్రయాణించి మహిళా ప్రయాణీకులతో మాటామంతీ చేశారు. ఫ్రీ టిక్కెట్ తీసుకున్నారా లేదా.. అలాగే ఫ్రీ టిక్కెట్ పై వారి అభిప్రాయాన్ని కూడా అడిగి తెల్సుకున్నారు. కాగా టికెట్ లేకుండా ప్రయాణం పై మహిళలు హర్షం వ్యక్తం చేశారు. కండక్టర్‌తో మాట్లాడుతూ.. రోజు ట్రిప్‌కి ఎంతమంది మహిళలు జర్నీ చేస్తారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే నిలబట్టుకుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీని మీరు జీవితంలో మరువొద్దన్నారు. ఎన్నికల్లో చ్చిన అన్ని హామీలను అమలు చేస్తామన్నారు. గృహిణులకు కూడా త్వరలోనే రూ.2500 ఇస్తామన్నారు. ఆరు గ్యారెంటీలన్నింటినీ అమలు చేస్తామన్నారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు












నవతెలంగాణ-మెదక్

తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీకి.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి ప్రజలు బహుమానంగా అందించారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సురేందర్ గౌడ్, జీవన్‌రావు, బొజ్జ పవన్, హఫీజ్‌లు అన్నారు. శనివారం సోనియాగాంధి 78వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేశారు. అనంతరం సీఎస్ఐ చర్చి కాంపౌండ్‌లోని సంధ్యా నిలయంలోని నిరుపేద వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సోనియా గాంధీ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం సస్య శ్యామలం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు లింగం, ఆవారి శేఖర్, మాజీ చైర్మెన్ చల్లా నరేందర్, పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్, మహ్మద్ మున్నా, రవి, ఇస్మాయిల్, అశోక్ రెడ్డి, లల్లూ, జాయ్ ముర్రే, ముజీబ్, శేఖర్ పాల్గొన్నారు.

నర్సాపూర్ : ఏఐసీసీ మాజీ జాతీయ అధ్యక్షురాలు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం నర్సాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ కేక్ కట్ చేసి సంబరాలను ఘనంగా జరిపారు. అనంతరం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. అక్కడ నుంచి ప్రధాన రోడ్డు గుండా డిజె సౌండ్ల మధ్య భారీ ర్యాలీ కొనసాగింది నరాస్పూర్ బస్టాండ్‌లో ప్రభుత్వ ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అంజనేయులు గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజు రెడ్డి, రాష్ట్ర నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి, సుహాసిని రెడ్డి ,చింతల కరుణాకర్ రెడ్డి, నాయకులు పల్లె జయశ్రీ ,హంసి బాయి, సుజాత, వినోద, కమలాపూల్ సింగ్, నవీన్ గుప్తా, స్వరూప నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లి : ప్రజలకు కాంగ్రెస్ పార్టీతోనే సౌకర్యవంతమైన పాలన అందుతుందని రాష్ట్ర నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డి అన్నారు . శనివారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో స్థానిక బస్టాండ్ ఆవరణలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు చంద్రం కృష్ణ గౌడ్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోనియాగాంధీ చిత్రపటం ఎదుట కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. బస్టాండ్ ఆవరణలో టపాసుల మోత మార్మోగింది. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు సుహాసిని రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని కొనియాడారు. సోనియాగాంధీ ఇచ్చిన ప్రత్యేక రాష్ట్రంలో నేడు కాంగ్రెస్ పాలన కొనసాగుతున్నదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా 6 గ్యారంటీ పథకాలు కచ్చితంగా అమలై తీరుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుయకుని ఆరు గ్యారెంటీల్లో రెండింటినీ శనివారం అమల్లోకి తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు రఘు పటేల్, యూత్ అధ్యక్షుడు దన్‌సింగ్ నాయక్, అంతారం సర్పంచ్ అశోక్ గౌడ్, కొట్టాల సర్పంచ్ నరహరి, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ పీఏసీఎస్ డైరెక్టర్ గౌడి మల్లేశం నాయకులు, పాషా, ప్రవీణ్ రెడ్డి, రమేష్, అంజాగౌడ్, వీరేష్ గౌడ్, నీరుడి పోచయ్య, మల్లేశం,రాములు, రాజు, పాము శేఖర్,యేసు ,హీర్యా నాయక్, మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

చేగుంట : చేగుంట పట్టణ కేంద్రంలోని మెదక్ రోడ్డు గాంధీ చౌరస్తా వద్ద నిర్వహించిన సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం కార్యకర్తలతో కలిసి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొంతమందికి పళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కల్వకుంట్ల రాక్షస పాలనకు రాష్ట్ర ప్రజలు సరైన తీర్పు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినందుకు ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మొదట ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షలు, మహాలక్ష్మి స్కీం కింద ఉచిత బస్సు ప్రయాణం ఇప్పటికి ప్రారం భించామన్నారు. త్వరలోనే అన్ని పథకాలు అమలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, మహిళ మండలాధ్యక్షురాలు కురుమ లక్ష్మి, జిల్లా నాయకులు విజయపాల్ రెడ్డి, గోవర్ధన్, బాలరాజ్ గౌడ్, మండల నాయకులు కన్యారం సతీష్, సండ్రుగు సతీష్, శ్రీకాంత్, ఆగమయ్య, కాశ బోయిన శ్రీనివాస్, సిద్ధం రాములు, బాల్ రెడ్డి, ఆది రెడ్డి, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

కొల్చారం : మండల కేంద్రంలో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పైతర గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంద న్నారు. ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు యాదవ రెడ్డి, ఉపాధ్యక్షుడు భూమయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు అంతయ్య, నాయకులు మల్లేశం, కార్తిక్ రాజు, పుట్టి శివకుమార్, కుమ్మరి శివ, శేఖర్, చంద్రయ్య, యేశోభ, ఏసయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట : మండల కేంద్రంలోని ఎల్లమ్మ గుడి వద్ద సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఎల్లమ్మ దేవతకు మొక్కులు మొక్కి పూజలు చేసి.. కేక్ కట్ చేశారు. సోనియా గాంధీ ఆయురారోగ్యాలతో ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని కోరుకున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, మండల అధ్యక్షుడు మారుతి, పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్, ఉపాధ్యక్షులు అందే స్వామి, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,రాజయ్య, చంద్రం, శ్రీకాంత్ గౌడ్స్, రవీందర్‌రెడ్డి రాంపూర్ లక్ష్మణ్, నరేందర్, యూత్ అధ్యక్షులు వినోద్ తదితరులు పాల్గొన్నారు

వెల్దుర్తి : సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో కేక్ కట్ చేసి సంబురాలు జరిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదివే విద్యార్థినులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ విద్యార్థులతో మాట్లాడుతూ.. మెనూ ప్రకారంగా భోజనాలు మంచిగా పెడుతున్నారా.. భోదన ఎలా ఉంటుందో అడిగి తెల్సుకున్నారు. ఈ చలికాలంలో వేడి నీళ్ల స్నానం చేయడానికి చేయూతనిస్తానన్నారు. సోనియా గాంధీ గురించి కొనియాడుతూ.. నాడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్టుకోలిపోయినప్పటికీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత సోనియాగాంధీది అని అన్నారు. అందుకే నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేష్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మల్లేష్. ఉప్పు లింగాపూర్ ఎంపీటీసీ, పలువురు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

చిలిపిచెడ్ : సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండలాధ్యక్షుడు నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు పాండరి, సోమక్యపేట్ సొసైటీ సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ప్రధాన రహదారిపై పటాకులు కాల్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయ కులు మాట్లాడుతూ.. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమ న్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, వెంకట్ రెడ్డి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హవేలీఘనపూర్ : కాంగ్రెస్ పార్టీ జాతీయ అధినేత సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షులు శ్రీనివాస్, సర్పంచ్ సవిత శ్రీకాంత్‌లు మాట్లాడుతూ.. సోనియా గాంధీ ఆశీస్సులతో తెలంగాణ ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు ప్రతాప్ రెడ్డి, సుభాష్ రెడ్డి, కృష్ణ, వెంకట్ గౌడ్, ఫణిరాజ్యం, జ్ఞాన ప్రకాష్, ఆటో యూనియన్ సభ్యులు పోచయ్య కుమార్, మల్లేష్, నరేష్, మోతీరామ్, ఎంఎస్ఎస్ సభ్యులు అభిలాష్,లక్ష్మీ నారాయణ, శశికాంత్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

తూప్రాన్‌రూరల్ (మనోహరాబాద్) : తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు నాగరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని పోతరాజ్‌పల్లి వద్ద జాతీయ రహదారిపై భారీ కేకును కట్‌చేసి పంచుకున్నారు. సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా తెలంగాణ ప్రజలు ఆమెకు రాష్ట్రాన్ని బహుమతిగా అందించారన్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని మున్సిపల్ పార్టీ అధ్యక్షులు నాగరాజ్‌గౌడ్ తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ చేపట్టిన మహాలక్ష్మి పథకం ద్వార మహిళలంతా ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా ఎక్కడికైనా ప్రయాణించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ భగవాన్‌రెడ్డి, నాయకులు వేమారెడ్డి, రవిందర్‌గుప్త, చిట్టిమిల్ల అనిల్‌కుమార్, ఉమర్, సత్యనారాయణ, భాస్కర్‌రెడ్డి, కొక్కొండ నర్సింహారెడ్డి, విశ్వరాజ్, శశిభూషన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
ఆదివారం | 10 డిసెంబర్ 2023 | www.navatelangana.com

ఇంకా మన సీఎం కేసీఆరే



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పీడ్ పెంచా రు. గజ్వేల్ నియోజకవర్గంలో మాత్రం తెలం గాణకు ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు ఉన్నట్లు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో వారి చిత్రపటాలు దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వ ప్రైవేటు సంబంధించిన సెక్టార్ ఇంకా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ఫోటోలు తొలగిం చలేదు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు మూడు రోజులు గడుస్తున్నా అధికారులు మాత్రం ఉదయం కార్యాలయం వచ్చి ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి హరీశ్‌రావు ఫోటోలను దర్శనం చేసుకుం టున్నారు. ప్రజలు ఆ ఫోటోలను చూసి ఆశ్చర్యపోతున్నారు. ఇంకా ప్రభుత్వం మారలేదా? మారిన ఎందు కు ఈ ఫోటోలు తీయడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా గజ్వేల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ కార్యాల యాలలో సీఎం రేవంత్‌రెడ్డి ఫోటోలను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరుతున్నారు.

మహిళలకు ఉచిత బస్ ప్రయాణం సంతోషకరం



నవతెలంగాణ-సిద్దిపేట

మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పథకం గొప్పదని, సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ప్రారంభించడం సంతోషమని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. శనివారం మహా లక్ష్మి పథకం కింద ఉచిత మహిళ బస్సు ప్రయాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన సందర్భంగా పాత బస్టాండ్‌లో మహిళలతో కేక్ కటింగ్ చేయించి, మిఠాయిలు పంచి పెట్టారు. మహిళలను బస్‌లో కూర్చో బెట్టి పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలు అవుతున్న పథకాలను నేరుగా ప్రతి ఒక పేద వారికి చేరె విదంగా కృషి చేస్తాం అని అన్నారు. మనం కోట్లాడి తెచ్చుకున్న బంగారు తెలంగాణ, మన కలలు కాంగ్రెస్ ప్రభు త్వంలోనే నెరవేరుతాయని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గంప మహేందర్, బొమ్మల యాదగిరి, కలిముద్దీన్, మాట్టే నర్సయ్య, పూజల గోపికృష్ణ, అంజిరెడ్డి, పుల్లూర్ కనకయ్య, మహిపాల్ రెడ్డి, అర్షద్ ,మున్నా, అజ్మత్, సీత బాలు, పవన్, సాయి, ప్రతాప్, వంశి, రాజు, దాసు, శివ కృష్ణ పాల్గొన్నారు.

కేసీఆర్ ఆరోగ్యం బాగుపడాలని ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర ప్రజల బాగు కోరే ప్రజా నాయకుడు మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ యువజన, విద్యార్థి నాయకులు శనివారం పట్టణంలోని పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నేతగా కేసీఆర్ సేవలు ఈ రాష్ట్రానికి చాలా అవసరమన్నారు. దురదృష్టవశాత్తు ఆయన ఎడమ కాలి తుంటి ఎముక విరిగిందని, భగవంతుని దీవెనలు, ప్రజా ఆశీర్వాదం తో కేసీఆర్ త్వరగా కోలుకుంటారని ఆశిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు రంగధాంపల్లి శ్రీను, జువ్వన కనకరాజు, మెర్గు మహేష్, రజనీకాంత్ రెడ్డి, రెడ్డి ప్రభాకర్ రెడ్డి, మహిపాల్ గౌడ్, బెల్లంకొండ వెంకట్, దికొండ భాస్కర్ నేత, ఆకుబత్తిని రాము, అరవింద్ రెడ్డి, గుజ్జరాజు, సాయి గౌడ్, అంజిరెడ్డి, సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

టైలరింగ్‌లో ఉచిత శిక్షణ

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట, పరిసర ప్రాంత గ్రామాల మహిళలందరికీ ప్రగతి ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలరింగ్‌లో 30 రోజులు పాటు ఉచిత శిక్షణ ఇస్తారని సంస్థ అధ్యక్షులు వడ్డేపల్లి స్వరూప రాణి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఆధార్ జిరాక్స్, 2 పాస్ ఫొటోస్ తో సంస్థ ఆఫీస్ లో పేరు నమోదు చేసుకోవాలని కోరారు. సిద్దిపేట పట్టణంలోని నాసరపుర హనుమాన్ టెంపుల్ వద్ద తమ కార్యాలయం ఉందని, దరఖాస్తులను ఈ నెల 14లోగా ఇవ్వాలని సూచించారు. ఉదయం 8 గంటల నుండి 11 వరకు, సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడునని, మరిన్ని వివరాలకు 9491995033, 9885885262 లకు ఫోన్ చేయాలని కోరారు.

యాదాద్రి లక్ష్మి నరసింహస్వామిని దర్శించుకున్న చంద్రారెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో వ్యవసాయ క్షేత్రంలో ఉన్న ప్రముఖ వ్యాపార వేత్త ఇనుకొండ చంద్రారెడ్డి తమ కుటుంబ సభ్యులుతో శనివారం యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకొని మెక్కులు చెల్లించుకున్నారు. లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న వారిలో బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ తదితరులున్నారు.

యశోద ఆసుపత్రికి తరలిన గజ్వేల్ నేతలు

కేసీఆర్ ఆరోగ్యంపై అడిగి తెలుసుకున్న నాయకులు



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ శాసనసభ్యులు కేసీఆర్ ఆరోగ్యం విషయాలు తెలుసుకునేందుకు గజ్వేల్ నేతలు సికింద్రాబాద్లోని యశోద ఆసుపత్రికి భారీగా తరలి వెళ్లారు. శనివారం యశోద ఆసుపత్రిలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావును కలిసి ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. తన వ్యవసాయ క్షేత్రం లో కాలుజారి పడిన దుర్ఘటనలో ఎడమ కాలు తుంటి వెముక గాయమైన సందర్భంగా సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో సర్జరీ విజయవంతం అయినందున ఆయన ఆరోగ్యం త్వరగా మెరుగు పడాలని గజ్వేల్ దేవాలయాల్లో పూజలు చేపట్టారు. అనంతరం సోమాజిగూడ యశోద హాస్పిటల్ వెళ్లి కలిసి ఆరోగ్యం పరిస్థితిలు అడిగి తెలుసుకున్నారు. హరీష్ రావు ని కలిసి మాట్లాడడం జరిగింది. కార్యక్రమంలో గజ్వేల్ జెడ్పిటిసి పంగ మల్లేశం, బయ్యారం సర్పంచ్ మద్దూరు శ్రీనివాస్ రెడ్డి, జిలాల్పూర్ సర్పంచ్ దయాకర్ రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జాలిగామ అశోక్ రావు, పిడిచేడు పిట్ల రాములు, బయ్యారం కుమార్, మోహన్ తదితరులు ఉన్నారు.

ఏడోసారి ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన హరీశ్‌రావు



నవతెలంగాణ- సిద్దిపేట

సిద్దిపేట ఎమ్మెల్యేగా గెలిచిన హరీశ్‌రావు ఏడవ సారి అసెంబ్లీలో శనివా రం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రోటెంట్ స్పీకర్ హరీశ్‌రావు చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హర్షణీయం



నవతెలంగాణ-మద్దూరు

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం హర్షణీయమని సలాక్‌పూర్ ఎంపీటీసీ ఇర్రి రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తుందని ఆయన తెలిపారు. మహిళలకు తెలంగాణ రాష్ట్రం మొత్తం ఉచిత బస్ సౌకర్యం కల్పించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి, మండల నాయకులు కామిడీ రమణారెడ్డి,మాజీ సర్పంచ్ బందారం శ్రీనివాస్,గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ

















నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని, ఆమె ఎల్లప్పుడూ ఆయుఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నట్లు సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ, పీసీసీ సభ్యుడు దరిపల్లి చంద్రం, టీపీసీసీ సభ్యుడు గంప మహేందర్, ఎస్సీ సెల్ నాయకులు బొమ్మల యాదగిరి అన్నారు. సిద్దిపేటలో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని, సోనియాగాంధీ కన్నా కలలు నేడు నిజమయ్యాయని అన్నారు.కార్యక్రమంలో నాయకులు మజర్ మాలిక్, గయాజుద్దీన్, నవాజ్, నజ్జు, గోపికృష్ణ, సాయి, ప్రతాప్, సలీం పాల్గొన్నారు.

సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు

సోనియా గాంధీ గారి 78వ పుట్టినరోజును సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మార్క సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోనియాగాంధీ చిత్రపటానికి ముందుగా పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు చొప్పదండి చంద్రశేఖర్, దరిపల్లి చంద్రం, ఎన్ఎస్ యు ఐ దాసరి రాజు, మీసం నాగరాజు, మీసం మహేందర్, బైరి సాయికుమార్, సుధీర్, శీను, రాకేష్ యాదవ్, నరేష్, షాబుద్దీన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మద్దూరు జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ జనార్ధన్ రెడ్డి,ఎంపీటీసీ రాజేశ్వర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కామిడీ రమేష్ రెడ్డి,పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి,మాజీ సర్పంచులు మేక మల్లేశం,శివయ్య గౌడ్,మండల ఇంచార్జ్ ఇట్టబోయిన కనక చంద్రం,బీసీ సెల్ మండల అధ్యక్షుడు సుందరగిరి సత్యనారాయణ గౌడ్,నాయకులు బూరుగు శంకర్,లక్క పల్లి సత్యనారాయణ,ఎండి పసి అహ్మద్, పుల్లూరి రాజు, బొంగురం శేఖర్ రెడ్డి, నీరటి కిషోర్, చిగుళ్ల రాములు, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-బెజ్జంకి

పదేండ్ల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి, ప్రత్యేక రాష్ట్రమిచ్చిన జాతీయ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ కలలను సాకారం చేసిన ప్రజలకు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేస్తూ..టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. నాయకులు లింగాల శ్రీనివాస్,కర్రావుల శంకర్,మంకాల ప్రవీన్,రొడ్డ మల్లేశం,చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,పులి కృష్ణ, శానకొండ శ్రవణ్, గూడెల్లి శ్రీకాంత్, మాజీ సర్పంచులు చెప్యాల శ్రీనివాస్, రావుల నర్సయ్య, మానాల రవి, డీపీ రావు, బోనగం రాజేశం, పోతిరెడ్డి మధు సూదన్ రెడ్డి,జెల్లా ప్రభాకర్, జేరిపోతుల మధు, శానకొండ శరత్ తదితరులు హజరయ్యారు.

మండల వ్యాప్తంగా వేడుకలు

మండల వ్యాప్తంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలను అయా గ్రామాల కాంగ్రెస్ గ్రామశాఖా అధ్యక్షుల అధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచాలు కాల్చి ఘనంగా నిర్వహించారు. కల్లెపల్లిలో యువజన మండల ఉపాధ్యక్షుడు చింతకింది రంజీత్ కుమార్ అధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు.గ్రామాధ్యక్షుడు బుర్ర రవి,రాష్ట్ర నాయకులు మైల ప్రభాకర్,ఎస్సీ సెల్ గ్రామాధ్యక్షుడు బిగుల్ల బాబు,మాంకాలి మోహన్,పర్శ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ ప్రదాత తల్లి ,కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బబ్బురి మల్లేశం గౌడ్, మండల ఉపాధ్యాక్షులు ర్యాకం యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు గుల్ పతి బిక్షపతి, రవి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పెట శంకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఇచ్చిన అటువంటి ఆరు గ్యారంటీలలో కొలువు దీరిన రెండు రోజుల్లో రెండు గ్యారెంటీ శ్రీకారం చుట్టారన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం 10 లక్షలకు పెంపు వంటి పథకాలు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ముత్యాల యాదగిరి, చెలికాని యాదగిరి, బాగు శ్రీకాంత్, రాగుల కృష్ణ, జంగిటి శ్రీనివాస్, గోనె పల్లి శివ కుమార్, రంగారెడ్డి, మహిపాల్ రెడ్డి, హరి ప్రసాద్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను గజ్వేల్‌లో ఘనంగా నిర్వహించారు. నర్సారెడ్డి ఇంటి వద్ద భారీ ఎత్తున కేకు కట్ చేసి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు సంబరాలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పండ్లు ఫలాలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి, సర్దార్ ఖాన్, మల్లారెడ్డి, నక్క రాములు గౌడ్, నాయిని తిరుపతి, వహీద్, రాజు, లక్ష్మారెడ్డి, మహేందర్ రెడ్డి, నాగరాజు గౌడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను కొండపాక దుద్దెడ తదితర గ్రామాల్లో శనివారం నిర్వహించారు. దుద్దెడ శివారు లోని ఎల్లమ్మ దేవాలయం దగ్గర కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావు ఆధ్వర్యంలో శనివారం సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కొండపాక మండల పార్టీ అధ్యక్షుడు లింగారావు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరుగుతుందన్నారు. దొరల పాలన నుంచి ప్రగతిభవన్ ప్రజా దర్బార్ పాలనగా మార్చిన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. కొండపాకలో టపాకాయలు కాల్చి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో యువజన అధ్యక్షులు బట్ట పరశురాములు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లికార్జున్, జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం, మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్, సీనియర్ నాయకులు గణపతి రెడ్డి, పెరుగు తిరుపతి, రాజు, సురేందర్, శ్రీను, రాశుల శ్రీను, దుద్దెడ గ్రామ అధ్యక్షుడు పంజా అఖిల్, మండల యువజన నాయకులు భాను ప్రకాష్, మహేష్ బాబు ,బ్రహ్మం, సిరిసినగండ్ల అధ్యక్షుడు కరుణాకర్ , అంకిరెడ్డిపల్లి అధ్యక్షుడు అంజయ్య, కొండపాక అధ్యక్షుడు నర్సింలు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ జగదేవపూర్

సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం జగదేవపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, తీగుల్ గ్రామంలో సర్పంచ్ కప్పర భానుప్రకాష్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తీగుల్ నర్సాపూర్ గ్రామంలో గల శ్రీ కొండపోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోనియాగాంధి పేరు మీద అర్చన చేయించారు.ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మరియు సర్పంచ్ భాను ప్రకాష్ మాట్లాడుతూ సోనియా గాంధీ పుణ్యఫలితమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రములోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పేదలకు అన్నిరకాల సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతామని చెప్పారు. సోనియాగాంధి ఆయురారోగ్యలతో భాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మెన్ నరేందర్ రెడ్డి , మాజీ సర్పంచ్ మల్లేశం , నాయకులు గజ్వేల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కడపల్ల కృష్ణా రెడ్డి వెంకట్ రెడ్డి, బునారి రాజు, చంద్రం, నవీన్, నర్సింలు , బబ్లు బొక్కల నర్సింలు వెంకట్ నవీన్ నధిమ్. బానుచరీ బునారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలి





నవతెలంగాణ -సిద్దిపేటరూరల్

కెసిఆర్ ఆరోగ్యం బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని సర్పంచ్ హంసకేతన్ రెడ్డి అన్నారు. శనివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని కెసిఆర్ స్వగ్రామమైన చింతమడకలో గ్రామ ప్రజలు కెసిఆర్ ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని పట్టాభి రామని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ప్రభుత్వంలో ప్రజలు అభివృద్ధి చెందారని రైతులకు 24 గంటలు ఉచిత కరెంటు, రైతు బీమా, రైతు బంధు, పథకాలతో అండగా నిలిచరాని అన్నారు కెసిఆర్ త్వరగా కోలుకొని మళ్ళీ ప్రజా క్షేత్రంలోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జ్యోతి దేవేందర్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, డైరెక్టర్ పోచంపల్లి కనకయ్య, కొండల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మహేష్, నరేష్ , పోచంపల్లి ప్రసాద్, సంజు కుమార్, నరేష్ వాసవి , తిరుపతి,మల్లేశం,నవీన్, సృజన్.ప్రభాకర్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

మాజీ సీఎం కెసిఆర్ త్వరగా కోలుకోవాలని బీఆర్ఎస్ నాయకులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. కొండపాక మండలం దుద్దెడ స్వయంభు శంభు దేవాలయంలో డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు నూనె కుమార్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. కెసిఆర్ త్వరగా కోలుకోవాలని వేడుకున్నారు. కార్యక్రమంలో దుద్దెడ ఎంపీటీసీ గురజాడ బాలాజీ బి ఆర్ ఎస్ నాయకులు మంచాల చిన్న శ్రీనివాస్, అనంతుల నరేందర్, గోనె శ్రీనివాస్, బాలాజీ, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ రవీందర్ వెలికట్ట సర్పంచ్ రమేష్ దుద్దెడ మాజీ సర్పంచ్ పెద్ద అంకుల్ శ్రీనివాస్ గౌడ్ థాంక్యూ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ లోని మహంకాళి అమ్మవారి ఆలయంలో శనివారం మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, పాలకవర్గం ఆధ్వర్యంలో తెలంగాణ మాజీ సీఎం త్వరగా కోరుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్,గజ్వేల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బెండే మధు, జెడ్పీటీసీ మల్లేశం,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ దళపతి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ త్వరగా కోలుకోవాలని ఆలయాల్లో ప్రత్యేక పూజలు అర్చన నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర దశ దిశ మార్చిన కెసిఆర్ నిండు నూరేళ్ళు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలక వర్గం ,బి ఆర్ ఎస్ నాయకులు,సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సీ సంతోష్,గజ్వేల్ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు నవాజ్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

నవతెలంగాణ-నంగునూరు

బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకోవాలని శనివారం నంగునూరు మండలం కోనాయిపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేసీఆర్ తుంటిలో గాయమైనందున త్వరగా కోలుకొని ప్రజాసేవలో ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఆనగోని లింగం గౌడ్, సొసైటీ చైర్మన్లు ఎల్లంకి మహిపాల్ రెడ్డి,కోల రమేష్ గౌడ్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎడ్ల సోమిరెడ్డి,రాగుల సారయ్య, కూతురు రాజిరెడ్డి, దువ్వల మల్లయ్య,నిమ్మ రవీందర్ రెడ్డి, వేముల వెంకట్ రెడ్డి,రహీం పాషా, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 10 డిసెంబర్ 2023 | www.navatelangana.com

సీపీఎస్ రద్దు కట్టుబడి ఉన్న ప్రభుత్వం



నవతెలంగాణ-గజ్వేల్

సీపీఎస్ రద్దుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారని టీసీపీఎస్ ఈఏ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పుప్పాల కృష్ణకుమార్ హన్మండ్ల భాస్కర్ తెలిపారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ హైదరాబాదులోని ఆదర్శనగర్‌లో ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు టీసీపీఎస్ఈఏ రాష్ట్ర కమిటీ శనివారం వినతి పత్రం అందజేసింది. 2004 తర్వాత నియమితులైన ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పులి దేవేందర్ రాష్ట్ర కార్యదర్శి చేరాల తిరుపతి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఆకుల చంద్రశేఖర్, పాత పెన్షన్ సాధన సమితి కన్వీనర్ తాళ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నంను కలిసిన మండల నాయకులు



నవతెలంగాణ-కోహెడ

హైద్రాబాద్‌లోని మంత్రి పొన్నం ప్రభాకర్ స్వగృహంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూలం శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో మంత్రిగా పొన్నం ప్రభాకర్ ప్రమాణస్వీకారం చేయడం పట్ల పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మరిన్ని ఉన్నత పదవులను పొంది హుస్నాబాద్ నియోజకవర్గ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని వారు ఆకాంక్షించారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాచూరి శ్రీనివాస్‌రావు, పిడిశెట్టి సాయి, ముంజ శివసాయి, కందాల వెంకటేష్‌గౌడ్, గర్రేపల్లి అనిల్, మాంకలి రాజ్‌కుమార్, గోళ్ళేన రాజు, గడ్డం రాజశేఖర్‌రెడ్డి, హరికృష్ణ, చిట్యాల మహేష్, వేణు తదితరులు ఉన్నారు.

ప్రజల ఆకాంక్షను సఫలం చేసిన సోనియాగాంధీ













నవతెలంగాణ-తొగుట

ప్రజల ఆకాంక్షను సఫలం చేసిన ఘనత సోనియా గాంధీకే దక్కుతుందని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ, రేవంత్‌రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేసిన కార్యకర్తలు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తొగుట ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్కం స్వామి,తొగుట సర్పంచ్ పాగాల కొండల్ రెడ్డి, నాయకులు మహిపాల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, నర్సింహులు, గంటా రవీందర్, నర్సింలు, లింగాల కృష్ణ, జీడిపల్లి స్వామి, కిషన్, నాగరాజు, కాసర్ల నర్సింలు, బాలమల్లు, ఉప్పలయ్య, రమేష్, బషీర్, స్వామి, నవీన్, అనిల్, సంతోష్, రాములు, అశోక్, బాబు, నరసవ్వ, కుంభాల రవి, తిరుపతి రెడ్డి, కొబ్బ రి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకల్ని దుబ్బాకలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. శనివారం పురపాలిక కేంద్రంలో ఆమె చిత్రపటానికి పాలభిషేకం చేశారు. అనంతరం కేకు కట్ చేశారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, మండలాధ్యక్షులు కొంగర రవి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియా గాంధీ తెలంగాణ తల్లితో సమానమన్నారు.ఆమె జన్మదినం సందర్భంగా దుబ్బాక ప్రభుత్వ ఏరియా 100 పడకల ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్లు,పండ్ల ను పంపిణీ చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల వరకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సుస్థిరంగా ఉండి సుపరిపాలన అందిస్తుందని స్పష్టం చేశారు.కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడు నర్మేట ఏసు రెడ్డి,ఉపాధ్యక్షుడు కడ్డూరి నరేందర్ రెడ్డి, ఇస్తారిగల్ల మల్లేష్,మంద శ్రీనివాస్,ఆకుల భరత్,తొట్ల చంద్రం,శ్రీరామ్ నరేందర్,కరాటే శ్రీకాంత్,ఉషయ్యగారి రాజిరెడ్డి పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా శనివారం చేర్యాల పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేర్యాల పట్టణ కేంద్రంలో కేక్ కట్ చేసి,ఆమె చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ ఇచ్చిన తల్లిగా, మళ్ళీ తెలంగాణ రాష్ట్రం లో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణాన్ని కాంగ్రెస్ నాయకులు చేర్యాల పట్టణంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు, కౌన్సిలర్ లు ముస్త్యాల యాదగిరి, చెవిటి లింగం, సందుల సురేష్, నాయకులు కొమ్ము రవి, ఉడుముల భాస్కర్ రెడ్డి,కొమ్ము నర్సింగరావు,ఉడుముల బాల్ రెడ్డి, రామగళ్ల పరమేశ్వర్, పుర్మ ఆగం రెడ్డి,రాగుల శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల పల్లి సంజీవులు, కాటం మల్లేశం, అంబాల బుచ్చి రాములు గౌడ్, కాటం శ్రీనివాస్, తుమ్మలపల్లి శ్రీనివాస్,అంబటి అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -రాయపోల్

కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని, సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం పునరుద్ధరిస్తామని రాయపోల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్ అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కనకయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దయాకర్, మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దయాకర్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, రాజిరెడ్డి, ముత్యంరెడ్డి, ఐలాపురం మహేష్, బాలకృష్ణ, విజ్ఞాన్, దుర్గాప్రసాద్, కరుణాకర్, స్వామి, శ్రీనివాస్, ఈదేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ దుబ్బాక/ దుబ్బాక రూరల్

దుబ్బాక మండల కేంద్రంలో ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీ వైస్ ప్రెసిడెంట్ బీజ్జా సత్తయ్య ఆధ్వర్యంలో సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. సోనియా గాంధీ ఆయురారోగ్యాలతో నిండు నూరేండ్లు జీవించాలని ఆకాంక్షిస్తూ దుబ్బాక వంద పడకల ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. 100 రోజుల్లో మిగిలిన గ్యారెంటీలను అమలు చేయడం ఖాయమని స్పష్టం చేశారు. అంతకుముందు సీఎంగా రేవంత్ రెడ్డిని ఎన్నుకోవడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన నాయకులు చెప్యాల యాదగిరి, దుబ్బాక కూరగాయలు మార్కెట్ సంఘం అధ్యక్షులు అల్లం సాగర్, చెప్యాల పర్శరాములు, దొబ్బెల సుధాకర్, శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్

సోనియాగాంధీ జన్మదినాన్ని దౌల్తాబాద్ మండల కేంద్రంలో శివాజీ చౌరస్తాలో శనివారం ఘనంగా నిర్వహించారు. మహిళలతో కేక్ కట్ చేయించారు. 6 గ్యారంటీ హామీల్లో రెండింటిని సోనియా పుట్టిన రోజు నుంచి ప్రారంభించాలని నిర్ణయించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, ఇందుప్రియల మాజీ ఎంపిటిసి లలిత కృష్ణ రావు నరసింహారెడ్డి సర్పంచ్ వేణు, ,బండారు లాలు , మాజీ సర్పంచ్ అది వేణు, ఆంజనేయులు, ఏసు, రాజు, మహేష్, ఇమ్రాన్, సురేందర్, సత్యం, సూరంపల్లి సురేందర్, రామస్వామి స్వామి నాగరాజు పాల్గొన్నారు.

ఉచితబస్సు ప్రయాణాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య నాయకులతో కలిసి శనివారం మహిళలకు ఉచితబస్సు సౌకర్యాన్ని పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పార్టీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలలో భాగంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు బస్వరాజు శంకర్, జిల్లా కార్యదర్శి బండిపెల్లి నారాయణగౌడ్, వరికోలు ఎంపీటీసీ బోయినీ నిర్మల జయరాజ్, నకిరేకొమ్ముల సర్పంచ్ వెల్దండి సతీశ్, నాయకులు తడిసిన నారాయణరెడ్డి, వేల్పుల వెంకటస్వామి, గాజుల రవీందర్, గొరిట్యాల లక్ష్మణ్, భీంరెడ్డి మల్లారెడ్డి, దొమ్మాట జగన్‌రెడ్డి, బోయిని అశోక్, భీంరెడ్డి తిరుపతిరెడ్డి, చింతకింది శంకర్, గూడ స్వామి, మంద దయాకర్, అంకూస్, అబ్దుల్ రఫీ, నంగునూరి శ్రీనివాస్, బీనవేని రాకేష్, గాడిచర్ల సంపత్, శ్రీకాంత్, సంపత్‌రావు, పోలు శ్రీనివాస్, తిరుపతి, సారయ్య, అశోక్‌రావు, రాజిరెడ్డి, రవి, బందెల బాలకిషన్, చంద్రారెడ్డి, కిష్టయ్య, రవి, నర్సింహారెడ్డి, కొమురయ్య, చుక్క అశోక్, మంద శ్రీపాల్‌మనిదీప్, అర్శనపల్లి జయకృష్ణ, ఉదయ్‌భాస్కర్, ముంజ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

14న మండల సర్వ సభ్య సమావేశం

నవతెలంగాణ-నంగునూరు

ఈ నెల 14న నంగునూరు మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ జాప అరుణాదేవి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నట్లు ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్ తెలిపారు. నంగునూరు మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు సమయానికి హాజరు కావాలని కోరారు. మండల స్థాయి అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలని ఆదేశించారు. సిద్ధిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరయ్యే సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు.

కేసీఆర్ త్వరగా కోలుకోవాలి



నవతెలంగాణ-మర్కుక్

మాజీ సిఎం కెసిఆర్ త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు గంగాపూర్-యూసుప్ ఖాన్ పల్లి సర్పంచ్ గడ్డం ప్రసాద్ యాదవ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాతి పిత కెసిఆర్ వల్లే రాష్ట్రం సిద్ధించిందన్నారు.ప్రజా తీర్పును స్వీకరిస్తున్నమని తెలిపారు. బీఆర్ఎస్ కార్యకర్తలు అధైర్య పడోద్దని ,కెసిఆర్ కు అండగా నిలువాలని సూచించారు. ప్రజా సమస్యల పై బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు.

కేసీఆర్ కోలుకోవాలని ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకొని ప్రజలకు సేవలను అందిచాలని కోరుతూ శనివారం హుస్నాబాద్ పట్టణంలో హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ దాస ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమం లో బొజ్జు రమాదేవి, వాల సుప్రజ, గూళ్ళ రాజు, గోవిందు రవి,కౌన్సిలర్లు, మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, యండి అయూబ్ పట్టణ అధ్యక్షుడు యండి అన్వర్ , చిట్టి గోపాల్ రెడ్డి గంధే చిరంజీవి, లక్ష్మణ్ నాయక్, పూదరి రవీందర్, బొల్లి శ్రీనివాస్, భూపతి రెడ్డి, ఇంతియాజ్,గడ్డం సందనందం,తదితరులు పాల్గొనగలరు.

షహీద్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు



నవతెలంగాణ-గజ్వేల్

మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ శాసనసభ్యులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు త్వరగా కోలుకోవాలని కోరుతూ గజ్వేల్ పట్టణంలో షహీదా దర్గాలో సర్వమత ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఆరోగ్యంగా కోల్కొని ప్రజల ముందుకు రావాలని వారు కోరారు. కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్లు అత్తిలి శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, శిరీష రాజు, శ్యామల మల్లేశం, లక్ష్మి కిషన్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మథిన్, నవాజ్ మీరా తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి కత్తి కార్తీక పరామర్శ



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాక మండలం రామక్కపేట గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిద్దె భూపాల్ గౌడ్ తండ్రి గారు మిద్దె మల్లాగౌడ్ (85) అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కత్తి కార్తీకగౌడ్ శనివారం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. అధైర్య పడొద్దనీ కత్తి కార్తిక గౌడ్ భరోసా కల్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అబ్బుల రాజలింగం గౌడ్, యమ్మజిగరి శ్రీనివాస్ గౌడ్, సాయ గౌడ్, ఐరేని సాయితేజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాక్షస పాలన అంతం



నవతెలంగాణ-దుబ్బాక

పదేళ్లుగా రాక్షస పాలన కొనసాగించిన బీఆర్ఎస్ సర్కార్‌కు తెలంగాణ ప్రజలు చరమగీతం పాడి అంతం చేశారని, రాబోవు రోజుల్లో ఇందిరమ్మ రాజ్యంతో తెలంగాణ సుభిక్షంగా ఉంటుందని కాంగ్రెస్ దుబ్బాక మండల ఉపాధ్యక్షులు కడ్డూరి నరేందర్ రెడ్డి అన్నారు.శనివారం దుబ్బాకలో ఆయన విలేకరులతో మాట్లాడారు.రేవంత్ రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ప్రగతి భవన్ కంచెలను బద్దలుకొట్టి ప్రజాభవన్ గా మార్చారన్నారు.ప్రతి రోజు ప్రజల అర్జీలను స్వీకరించి వారి సమస్యలను పరిష్కరి ంచేందుకు కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే అక్రమార్కులు,అవినీతిపరుల భరతం పట్టడం ఖాయ మన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ హామీలతో పాటు ప్రజా రంజక పాలనను అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

పొన్నం ప్రభాకర్‌ను కలిసిన యాదగిరి



నవతెలంగాణ-నంగునూరు

బీసీ సంక్షేమ, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లోని తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో పేదలకు అందించేందుకు కృషి చేస్తానని, సిద్దిపేటలో పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానని చెప్పారు.

సద్ది రాజిరెడ్డిని పరామర్శించిన కత్తి కార్తీకగౌడ్



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాక మండలం పెద్దగుండవెళ్లి గ్రామ సర్పంచ్ సద్ది రాజిరెడ్డి తల్లి వజ్రవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం విదితమే. శనివారం బీఆర్ఎస్ కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మహిళ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ శనివారం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అబ్బుల రాజలింగం గౌడ్, పంజా సత్యం, గౌటీ రవి,సద్ది మహిపాల్ రెడ్డి, కొండ్ర యాదగిరి, యమ్మజిగరి శ్రీనివాస్ గౌడ్, సాయ గౌడ్, ఐరేని సాయితేజ గౌడ్ పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకునేదే కాంగ్రెస్

- నేటి నుంచి తెలంగాణలో అసలైన దీపావళి





నవ తెలంగాణ- దుబ్బాక

సీఎం రేవంత్‌రెడ్డి హయాంలోని కాంగ్రెస్ సర్కార్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ హామీలను ఖచ్చితంగా అమలు చేస్తుందని, ఇచ్చిన మాటను నిలబెట్టుకునేదే కాంగ్రెస్ పార్టీ అని, మాట తప్పేది బీఆర్ఎస్ అని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో నియంత పాలన పోయి అసలైన దీపావళి పండుగ వచ్చిందన్నారు. శనివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని బస్టాండ్‌లో కాంగ్రెస్ ప్రకటించిన మహిళలకు 'ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని' దుబ్బాక బస్సు డిపో ఇన్చార్జ్ లింగం గౌడ్‌తో కలిసి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. మహిళలకు జీరో టికెట్లను అందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 హామీల్లో నేడు 2 వాగ్దానాలు అమలు జరిగాయని, రాబోవు రోజుల్లో మిగతా గ్యారెంటీ హామీలను ఖచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అన్నిటా అగ్రగామిగా నిలుస్తుందని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి స్ఫూర్తితో కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, మున్సిపల్, మండలాధ్యక్షులు నర్మెట ఏసురెడ్డి, కొంగర రవి, ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, నాయకులు మంద శ్రీనివాస్, ఆకుల భరత్, శ్రీరామ్ నరేందర్, ఇస్తారిగల్ల మల్లేశం, తొట్ల చంద్రం, కరాటే శ్రీకాంత్, పలువురు పాల్గొన్నారు.

ప్రజల ఆశీస్సులతో కేసీఆర్ కోలుకుంటారు



నవతెలంగాణ-తొగుట

నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆశిస్సులతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుంటారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. శనివారం రాంపూర్‌లోని స్పటిక లింగేశ్వరాలయంలో బీఆర్ఎస్ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సిరినేని గోవర్ధన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎండీ.కలీమోద్దీన్,సర్పంచ్ తొయే టి ఎల్లం,ఎంపీటీసీలు వెల్పుల స్వామి,కొమ్ము శర త్,మండల యూత్ అధ్యక్షులు మాదాసు అరుణ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బక్క కనక య్య నాయకులు సుతారి రమేష్,పాత్కుల వెంక టేషం,బిక్కనూరి శ్రీశైలం, మంగ నర్సింహులు, మంగ యాదగిరి,నంట పరమేశ్వర్ రెడ్డి,వెంకట్ గౌడ్,సుభాష్,ముడికె కనకయ్య,నందారం నరేందర్ గౌడ్, సురేష్ గౌడ్, భాస్కర్ గౌడ్, లక్ష్మారెడ్డి, సంతోష్ రెడ్డి, చిక్కుడు రమేష్, బాలరాజు, కర్ణాకర్, నరేందర్, కిషన్, బాలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులకు ప్రమాదబీమా చెక్కు అందజేత



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలంలోని అక్కారం గ్రామానికి చెందిన మొగుళ్ల కనకయ్య గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మరణించారు. మృతుడికి బీఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా ఉన్నందున మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును మృతుడి భార్య లావణ్యకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ అండగా ఉంటారన్నారు. కేసీఆర్ త్వరగా కోలుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సేవలు అందించాలని అమ్మవారిని కోరుకున్నారన్నారు. కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి, గజ్వేల్ జెడ్పిటిసి పంగమల్లేశం, గజ్వేల్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, అక్కారం గ్రామ సర్పంచ్ బాలచందర్, మద్ది రాజు, శ్రీనివాస్ రెడ్డి, ఆర్కే శ్రీను, వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.